ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం 16 ఏప్రిల్ ,2024,పేజీలు 08






## జిల్లాలోని ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే దిశగా నవభారత సాక్షరతా కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 15 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే విధంగా నవభారత సాక్షరతా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.సోమవారం జిల్లా



కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌తో కలిసి ఉన్నతాధికారుల సంధాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నవభారత సాక్షరతా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 90 వేల 828 మంది 15 సంవత్సరాలకు పైగా నిరక్షరాస్యులు ఉన్నారని, వీరందరి దశల వారీగా 5 సంవత్సరాలలో అక్షరాస్యులుగా మార్చాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని,మొదటి దశలో 14 వేల 979 మందిని అక్షరాస్యులుగా మార్చాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

తరువాయి... 2లో

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిజెపి నాయకులు



**నేరడిగొండ ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బిజెపి నాయకులు ఆడ గజేందర్ నాయకత్వంలో బిజెపి నాయకులు ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు బిజెపి నాయకులు మాట్లాడుతూ హిరాసింగ్ బిజెపి జిల్లా నాయకుల సిద్ధాంతాలు నచ్చక తాము బిజెపిని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినారు. బిజెపి మండల నాయకులు హీరో సింగ్. తుడుసం శంకర్ గంధం నవీన్ ప్రతాప్ చేరిన వారిలో ఉన్నారు అలాగే తేజపూర్ గ్రామానికి చెందిన బద్దం పోతారెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదగా పూర్వకంగా కలిసినట్టు తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల ప్రతినిధి,15ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్ :**

వేసవి సెలవులు ఉన్నందున వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేలోగా ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య లతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు,మెప్మా, ఎ.పి.ఎం.,ఇంజనీరింగ్ విభాగం అధికారులకు అభివృద్ధి పనుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తరువాయి...2లో

## నామినేషన్ల దాఖలుకు నిర్దేశిత నిబంధనలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**అదిలాబాద్ ఎప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్,**

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.పార్లమెంటు ఎన్నికలను 2024 పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా పాలనాధికారి రాజర్షి షా రసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలు, అవలంభించాల్సిన విధానాల గురించి క్షుణ్ణంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. నామినేషన్ ఫారం -2 ఏ ను రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుండి ఉచితంగా పొందవచ్చని సూచించారు. కలెక్టరెట్ లో ఆర్.ఓ. కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని , ఈ నెల 18 నుండి నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల సమయంలో నామినేషన్లను అందించాల్సి ఉంటుందని తెలిపారు.సెలవు రోజు ఆదివారం మినహాయించి, మిగితా అన్ని పని దినాలను కలుపుకుని, తుది గడువు అయిన ఈ నెల 25 తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడతాయని అన్నారు. నిర్ణీత గడువు, నిర్ణీత సమయంలోపు రిటర్నింగ్ అధికారి వద్దకు చేరుకున్న వారి నామినేషన్ ఫారాలు మాత్రమే స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చుని,అభ్యర్థి వెంట మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతిస్తారని తెలిపారు. తరువాయి..2లో

## ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాల్లి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 15 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్ పగడ్బందీగా నిర్వహించాలని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఈనెల 25 నుండి వచ్చేనెల రెండు వరకు కొనసాగే ఈ పరీక్షలను నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వరరావు లతో కలిసి జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో కలెక్టర్ సమావేశం అయ్యారు ఈ పరీక్షల్లో 365 మంది విద్యార్థులు ఓపెన్ టెన్త్ 284 మంది ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు పదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు రెండు పరీక్షా కేంద్రాలు ఇంటర్ విద్యార్థులకు రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని పరీక్ష జరుగుతున్న సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు విద్యార్థుల కోసం మౌలిక వసతుల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు వేసవిదృష్ట ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పరీక్షా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు పరీక్ష సమయానికి ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు సంబంధిత శాఖల అధికారులు సమన్యాయంతో పరీక్షలను పకడ్బందీ అని నిర్వహించాలని సూచించారు ఈ సమీక్ష సమావేశంలో డి ఆర్ డి ఓ సురేందర్ డి ఎం హెచ్ ఓ తుకారాం మున్సిపల్ కమిషనర్లు ఆర్డర్ బ్లుఎస్ ఈ వెంకటపతి విద్యుత్ శాఖ అధికారులు ఆర్టీసీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
మంగళవారం 16 ఏప్రిల్ 2024

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మొదటి పేజీ తరువాయి..



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల యాజమాన్య కమిటీలకు రూపాంతరంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ఒక సమాజం బావుండాలంటే పౌరుల బాల్యం, పాఠశాల వ్యవస్థ బావుండాలని, అందువల్ల స్వచ్ఛమైన భావితరాలను అందించే పాఠశాలలను అభివృద్ధి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యవసర, నిర్వహణ పనులలో భాగంగా ప్రాథమిక, మౌళిక సదుపాయాల బలోపేతం, బాలికల మరుగుదొడ్ల నిర్మాణం, త్రాగునీటి సౌకర్యాలు కల్పించడం, చిన్న, పెద్ద మరమ్మత్తులను చేపట్టడం, ఇప్పటికే ఉన్న, పనిచేయని మూత్రశాలల పునఃరుద్దరణ, నిర్వహణ, తరగతి గదుల విద్యుదీకరణ, పాఠశాల ఆవరణలో పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు సోలార్ ప్యానళ్ల ఏర్పాట్లు, పాఠశాల మొత్తం నిర్వహణ, ఏకరూప దుస్తుల తయారు తదితర సౌకర్యాల కల్పన లక్ష్యంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పని చేస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయుల పేరిట సంయుక్త బ్యాంక్ ఖాతా తెరిచి లావాదేవీలను నిర్వహించవలసి ఉంటుందని, ఇందు కొరకు ఒక ఉమ్మడి స్టాంప్ను తయారు చేయించుకోవాలని తెలిపారు. పనులతో పాటు పాఠశాలల నమోదు ప్రక్రియ, నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని, పనుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, దినసరి పద్ధతిన పనులు నిర్వహించాలని, పనులు పురోగతిపై ఫొటోలు తీసి భద్రపరిచి పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు. ప్రత్యేక ఆడిట్ జరిగిన సమయంలో ప్రతి బిల్లును పరిశీలించడం జరుగుతుందని, ఈ క్రమంలో పనులకు సంబంధించిన బిల్లులను ఖచ్చితంగా నమోదు చేయాలని, రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలు ప్రారంభం అయిన తరువాత మధ్యాహ్న భోజన పథకం, ఉపాధ్యాయులు హాజరు, పనితీరు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి చేసిన పనుల విలువపై పన్నులు మినహా నిబంధనల మేరకు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందని, పనుల సంబంధిత రికార్డులను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పాఠశాల పరిధిలో బడి బయట పిల్లలందరినీ నమోదు చేసి వారు తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆయా పాఠశాలలకు మంజూరైన నిధులను సమర్ధవంతంగా వినియోగించేలా పర్యవేక్షించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి స్థాయి వసతులు కల్పించి విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలోని ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే దిశగా నవభారత సాక్షరతా కార్యక్రమం

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి...



ముందుగా చదువుట, రాయుట, చిన్న చిన్న లెక్కలు చేయుట నేర్పించి, అనంతరం క్రిటికల్ లైఫ్ స్కిల్స్ లో ఫోన్ వినియోగం, డిజిటల్ లిటరసిని నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఒకేషనల్ స్కిల్స్ ద్వారా అక్షరాస్యతతో పాటు ఆర్థిక వనరులు పొందే మార్గాలను సూచించుట, ఫౌండేషన్ స్కిల్స్ నేర్చుకున్న వారికి ప్రాథమిక విద్య, ఆపై వాటిని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్స్ ద్వారా నేర్పించి ధ్రువీకరణ పత్రాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. నేర్చుకున్న విద్యను మర్చిపోకుండా ఉండే విధంగా నిరంతర అభ్యాసన వస్తువులను కల్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమ నిర్వహణలో భాగంగా గ్రామస్థాయిలో ప్రధానోపాధ్యాయులు సూపర్వైజర్ గా, ఒక ఉపాధ్యాయుడు టీచర్ గా, మరొక ఉపాధ్యాయుడు సర్వేయర్ గా విధులు నిర్వహిస్తారని, ఎప్పటికప్పుడు వివరాలను ఉల్లాస్ యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మొదటి దశలో పురుషులు 5 వేల 992 మంది, మహిళలు 8 వేల 987 మందిని అక్షరాసులుగా తీర్చిదిద్దాల్సి ఉంటుందని, ఇందు కొరకు ఒక ప్రత్యేకమైన వాచకం, అక్షర వికాసం ముద్రించడం జరిగిందని తెలిపారు. ఇందులో 16 పాఠాలు 124 పేజీలు ఉంటాయని, 200 గంటలలో బోధించాల్సి ఉంటుందని, వాచకం పూర్తి అయిన తదుపరి 150 మార్కుల ప్రశ్న పత్రం ఇవ్వవలసి ఉంటుందని, 33 శాతం మార్పులు పొందిన వారిని ఉత్తీర్ణులైనట్లుగా భావించడం జరుగుతుందని తెలిపారు. నవభారత సాక్షరతా కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా లైజనింగ్ అధికారి వంగల నాగరాజు, సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబిలైజేషన్ సమన్వయకర్త కటకం మధూకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వెంటనే డబుల్ ఇళ్లను కేటాయించాలి

**కడెం,ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్. :**

కడెం మండల కేంద్రంలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం రోజున కడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు కడెం మండల కేంద్రంలో ఇల్లు లేని నిరుపేదలు ఇంటి అద్దెలు కట్టలేక అప్పుల పాలవుతున్నారని గత ప్రభుత్వం దాదాపు రెండేళ్ల క్రితం 200 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి పంపిణీ చేయకపోవడంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా వెంటనే ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని కోరారు. లేనియెడల సంబంధిత ఇల్లు లేని పేదలతో కలిసి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్లను స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ నాయకులు దుర్గం లింగన్న, తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల దాఖలుకు నిర్దేశిత నిబంధనలు పాటించాలి

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మొదటి పేజీ తరువాయి..

జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులకు వారు పోటీ చేసే నియోజకవర్గంలోని ఎవరైనా ఒక ఓటరు నామినేషన్ ను ప్రతిపాదిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. అదే రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే వారికి, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ఓటర్లు నామినేషన్ ను ప్రతిపాదించాల్సి ఉంటుందని సూచించారు. అభ్యర్థులు ఇటీవలి కాలంలో మూడు నెలల లోపు దిగిన ఒకటి పాస్పోర్ట్ సైజు ఫోటో అఫిడవిట్ పై అతికించాలని,నామినేషన్ పత్రంపై స్టాంప్ సైజు ఫోటో అతికించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వేరే పార్లమెంటు సెగ్మెంట్ కు చెందినవారైన పక్షంలో తప్పనిసరిగా వారి అసెంబ్లీ సెగ్మెంట్ ఈ.ఆర్.ఓ నుండి ఓటరు ధ్రువీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు. రిజిస్టర్డ్, గుర్తింపు పొందని పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ ఫారంలోని పార్ట్-3 లో 'సి' కాలం ఎదురుగా ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తులలో ఏవైనా మూడు గుర్తులను ప్రాధాన్యతా క్రమంలో ఎంపిక చేస్తూ వివరాలు పొందుపర్చాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా కొత్త బ్యాంకు అకౌంట్ తెరవాలని, దీని ద్వారానే ఎన్నికల వ్యయానికి సంబంధించిన లావాదేవీలు నిర్వహిస్తూ పక్కాగా రికార్డులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు గరిష్టంగా రూ.95 లక్షల వరకు ఎన్నికలలో ఖర్చు చేయవచ్చని, సంబంధిత బ్యాంకు అకౌంట్ లావాదేవీల ఆధారంగానే అభ్యర్థుల వ్యయాన్ని లెక్కించడం జరుగుతుందన్నారు. బ్యాంకు అకౌంట్ తెరిచే విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తేవాలని సూచించారు. అభ్యర్థులు తమపై ఏవైనా క్రిమినల్ కేసులు ఉంటే నామినేషన్ పత్రంలోని పార్ట్-3 ఏలో వాటి వివరాలను తప్పనిసరిగా పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ దాఖలు చేసేందుకు అభ్యర్థి, లేదా ప్రతిపాదించిన వారే స్వయంగా హాజరై నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఆర్.ఓ సమక్షంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రతిజ్ఞ చేయాల్సి ఉంటుందని తెలిపారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో ఎవరైనా అభ్యర్థులు ప్రభుత్వ క్వార్టర్లలో ఉన్నట్లయితే, నీటి బిల్లులు, కరెంటు బిల్లులు వంటివి బకాయిలు లేవని నో డ్యూ సర్టిఫికెట్ జతపర్చాలని సూచించారు. నామినేషన్ సమర్పించే ముందు అన్ని అంశాలను క్షుణ్ణంగా చూసుకోవాలని హితవు పలికారు. అభ్యర్థులకు సహాయపడేందుకు ఆర్.ఓ కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ సైతం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. దాఖలైన నామినేషన్లను ఈ నెల 26న పరిశీలించడం (స్క్రుటినీ) జరుగుతుందని, నామినేషన్ల ఉపసంహరణకు 29వ తేదీ చివరి గడువు అని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ర్యాలీలకు ముందస్తుగానే దరఖాస్తులు చేసుకుని అనుమతి పొందాలని సూచించారు. కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు వంటివి ముద్రించే విషయంలో ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 127- ఏ సూచనలు పాటించాలన్నారు. ఎన్నికల ప్రచార ప్రకటనలు, ప్రచార అంశాలు, ఎల్.ఈ.డీ డిస్ ప్లే కంటెంట్ తదితర వాటికి ఎంసిఎంసి ద్వారా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అలాగే, అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులు, వాహనాల కోసం సంబంధిత సహాయ రిటర్నింగ్ అధికారుల(ఏ.ఆర్.ఓ) నుండి అనుమతి తీసుకోవాలని, పార్లమెంటు నియోజకవర్గం పరిధి మొత్తంలో నిర్వహించే ప్రచార కార్యక్రమాలు, ఎల్.ఈ.డీ వాహనాలు, ఛాపర్, హెలిప్యాడ్, హెలికాప్టర్ వంటి వాటి అనుమతులను ఆర్.ఓ కార్యాలయం నుండి పొందాలని సూచించారు. కనీసం 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్, అదిలాబాద్, నిర్మల్,కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



### అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా

## బాలికల కోసం నిర్మించే ప్రత్యేక టాయిలెట్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 15 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పథకంలో భాగంగా బాలికల కోసం నిర్మించే టాయిలెట్ల పనులను వెంటనే ప్రారంభించాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ తో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టవలసిన మరమ్మతులు టాయిలెట్ల నిర్మాణం పనులపై ఆరా తీశారు గ్రామాలలో మున్సిపాలిటీలలో ఉన్న 170 ప్రభుత్వ పాఠశాలలో బాలికల కోసం నిర్మించే ప్రత్యేక



టాయిలెట్లు నిర్మాణ పనులను సత్వరమే ప్రారంభించి మే 10లోగా పూర్తి చేయాలని ఆదేశించారు అధికారులు ఎస్టిమేట్ ప్రతులను వెంటనే సమర్పించాలని కోరారు టాయిలెట్ల నిర్మాణం మరమత్తుల పనుల్లో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి ఇంజనీరింగ్ అధికారులు సమన్యాయంతో వ్యవహరించి పనులను పూర్తి చేయాలని తెలిపారు ఈ సమావేశంలో రోడ్లు భవనాల శాఖ ఈ ఈ పెద్దన్న పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్లు గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పంట దిగుబడి అంచనా ప్రకారం తదుపరి పంట సాగుకు రైతులు కృషి చేయాలి

### - అర్థగణాంక శాఖ-హైదరాబాద్ సంయుక్త సంచాలకులు

**మంచిర్యాల,ఏప్రిల్15, సూర్య మేజర్ న్యూస్ :**

వరి పంట దిగుబడిని అంచనా వేసుకొని తదుపరి పంట సాగుకు తగిన జాగ్రత్తలు తీసుకొని అధిక దిగుబడికి రైతులు కృషి చేయాలని అర్థగణాంక శాఖ-హైదరాబాద్ సంయుక్త సంచాలకులు పి.రవీందర్రెడ్డి అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో బెంబడి గురువయ్య సాగు చేసిన వరి పంటను ముఖ్య ప్రణాళిక అధికారి జి.సత్యం, జిల్లా వ్యవసాయ అధికారి జి.కల్పన, ఉప గణాంక అధికారి డి. శ్రీకాంత్లతో కలిసి సందర్శించి పంట దిగుబడిని అంచనా వేశారు ఈ సందర్భంగా అర్థగణాంక శాఖ-హైదరాబాద్ సంయుక్త సంచాలకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం పంట దిగుబడి అంచనా ప్రకారం తదుపరి పంట సాగుకు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పంట పొలంలో 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పు విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం జరిపి 19.855 కిలోల దిగుబడి తీయడం జరిగిందని తెలిపారు. రైతులు పంట సాగులో మెళకువలు పాటించి అధిక దిగుబడి సాధించేలా కృషి చేయాలని, వివరాలు, సలహాల కొరకు వ్యవసాయ, విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.రజిత, ఉప గణాంక అధికారి ఎన్.పాపయ్య, మండల ప్రణాళిక, గణాంక అధికారి పి.రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్.కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో పూర్తిగా మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి ... జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

### - యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు - మత్తు పదార్థాల నిర్మూలనకు తోడ్పడేలా పోస్టర్ల ఆవిష్కరణ



**అదిలాబాద్ ఎప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించి దిశగా కృషి చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ, అధికారుల సమక్షంలో మత్తు పదార్థాలు, కల్తీ కల్లు, గంజాయి, నిర్మూలనకు తోడ్పడేలా ఏర్పాటు చేసిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు క్రిత నిశ్చయంతో విధులను నిర్వర్తిస్తుందని అన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా ఉండాలని కోరారు, జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి యువతను చైతన్య పరుస్తూ, మత్తు పదార్థాలను భారిన పడితే జరిగి అనర్థాలపై వివరిస్తూ షీ టీం ద్వారా కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్, విద్యా సంస్థల నందు టీఎస్ న్యాబ్ ద్వారా విచ్చేసిన పోస్టర్లను ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి సమాచారాన్ని అందించాలన్న పోస్టర్లలో పేర్కొన్న నంబర్లకు ఫోన్ చేసి చెప్పగలరని సూచించారు. కల్తీ కల్లు, గంజాయి లాంటి వాటిని సేవించడం వల్ల ప్రాణ హాని తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఆపరేషన్ బి సురేందర్ రావు, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి సురేందర్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, సిఐలు కే సత్యనారాయణ, ఏ అశోక్, డి సాయినాథ్, కె పనిధర్, శ్రీనివాస్, డిసిఆర్బి సీఐ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గొడం నగేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి

**నేరడిగొండ ఏప్రిల్ 15,సూర్య మేజర్ న్యూస్**

బీజేపీ అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గొడం నగేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ నేరడిగొండ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించి ఓటును అభ్యర్థించారు. అంతకుముందు నారాయణ్ పూర్ గ్రామం సమీపంలో గల గౌలిగూడ శివాలయం వద్ద, హనుమాన్ ఆలయం వద్ద పూజ కార్యక్రమం నిర్వహించారు. నారాయణ్ పూర్ గ్రామం నుండి ప్రచారం ప్రారంభించి గౌలిగూడ, ధార్మిక్ నగర్ గ్రామాల్లో విధులగుండా గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సాబ్లే సంతోష్ సింగ్ , సర్పంచ్ పరుశురాం,ఎంపీటీసీ కృష్ణ,రాఘవులుకేవల్ సింగ్, ల ఽ ణ , శ్రీను,ఉమేష్,మహేష్,వాంకిడి యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార దాహంలో ముఖ్యమంత్రి అంబేద్కర్‌ను విస్మరిస్తున్నారు

### - యావత్ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి




**అదిలాబాద్ ఎప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల ప్రచార పర్వం జోరందుకుంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రధాన పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కు, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ముమ్మర ప్రచారం చేపడుతున్నారు. సోమవారం ఉదయం మార్నింగ్ వాకర్స్ ను కలిసి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. నడక సాధకులను కలిసి వారితో సరదాగా ముచ్చటించారు. బీ.ఆర్.ఎస్ హయంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపించాలని విన్నవించారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపల్ కార్మికులను బీ.ఆర్.ఎస్ నేతలు కలిశారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పతకాలను వివరించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా చేపట్టిన చర్యలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ ప్రచారాన్ని కొనసాగించారు.. అలాగే స్థానిక సత్నాల బస్ స్టాండ్ సమీపంలోని చమన్ వాలే బాబా దర్గాలో చాదర్ సమర్పించారు. మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం అక్కడున్న దుకన సముదాయాలు, బస్ స్టాండ్ సమీపంలో ప్రయానికులను కలిసి కారు గుర్తు అభ్యర్థిని భారి మెజారిటీ తో గెలిపించాలని కోరారు. గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పతకాలను వివరిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. సమగ్ర అభివృద్ధి కేవలం బీ.ఆర్.ఎస్ తోనే సాధ్యమని ప్రజలకు వివరించారు. ప్రచార పర్వంలో భాగంగా మాజీ మంత్రి ఆటో నడపడం అందరిని ఆకట్టుకుంది. ఈ మేరకు మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ.... అన్ని వర్గాల అభ్యున్నతి కేవలం బీ.ఆర్.ఎస్ తోనే సాధ్యమని స్పష్టం చేశారు. గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో అనేక సంక్షేమ పతకాలను అమలు చేసి సమగ్ర అభివృద్ధికి పాటు పడిన విషయాన్నీ గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ లు పూర్తిగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు. బీ.ఆర్.ఎస్ పార్టీ హయంలో జరిగిన అభివృద్ధిని చూసి పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి సీఎం తన అధికారా దాహంతో రాజ్యాంగ కర్త అంబేద్కర్ సైతం విస్మరించడం తన అహంకారానికి నిదర్శనం అన్నారు. అంబేద్కర్ పట్ల ఇంత అవమానంగా వ్యవహరించిన సీఎం రేవంత్ రెడ్డి యావత్ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ అభివృద్ధి పథాన దూసుకెల్లిందని అన్నారు. గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమందర్. అజయ్. ఇజ్జగిరి నారాయణ సాజితుద్దీన్. యూనిస్ అక్బాని,రోకండ్ల రమేష్. అశోక్ స్వామి. లింగారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎస్సారెస్పీ నుండి సరస్వతీ కెనాల్ ద్వారా సదర్ మార్ట్ కు నీళ్లు విడుదల

**ఖానాపూర్ రూరల్ ,ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో సదర్ మార్ట్ కెనాల్ కి నీళు వదలడం జరిగింది నీళ్లు రావడానికి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు సదరమాటికి సందర్శించిన కాంగ్రెస్ నాయకులు మేడం పెల్లి సర్పంచ్ రాజు నాయక్, సూర్జాపూర్ ఎంపిటిసి జంగలి శంకర్, మాజీ సర్పంచ్ నేరెళ్ల సత్యనారాయణ, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షౌకత్ పాషా,మాజి నీటి పారుదల సంగం అధ్యక్షులు మదిరే సత్యనారాయన,అంబేద్కర్ సంఘం నాయకులు మైస శ్రీనివాస్ . ఏఈ పాల్గొన్నారు.




సూర్య www.suryaa.com



## విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి



**జైనూర్ ఏప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండలం జంగాం గ్రామపంచాయతీలోని రాంజీగూడ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, బూసిమట్ట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమన్వయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను విద్యా సంవత్సరం ప్రారంభంలో పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి అన్నారు.సోమవారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో కనీస వసతులు కల్పించడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో ప్రాథమిక, మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తూ మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, తరగతి గదుల విద్యుదీకరణ, పారిశుద్ధ్య నిర్వహణ, ఏకరూప దుస్తులు సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని, ఈ క్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సమన్వయంతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాల కల్పన, మరమ్మత్తుల నిర్వహణ పనులను చేపట్టి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. పనుల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనుల పురోగతిపై ఫోటోలు తీసి పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. పనులకు సంబంధించి బిల్లుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ లేక .. .ఎండలో ప్రయాణికులు

### - గత సంవత్సరం ఉన్నది... ఈ సంవత్సరం లేదు



**లక్షెటిపేట. సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలో. అంబేద్కర్ చౌరస్తా. వద్ద. కరీంనగర్. మంచిర్యాల్ వెళ్లే ప్రయాణికులకు బస్సు షెల్టర్ లేక .బస్. కొరకు ఎండలోనే. వేచిచూడవలసి వస్తుంది. ప్రయాణికులకు చాలా ఇబ్బంది అవుతుంది . పిల్లలతో. ఎండలో బస్సు కొరకు వెయిటింగ్ చేస్తూ . చాలా ఇబ్బంది గురవుతున్నారు . బస్ షెల్టర్ వేయించగలరని ప్రజలు కోరుతున్నారు . అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారు.



## ఆర్టీసీ బస్ స్టాప్‌లో పారిశుధ్య పనులు పూర్తి చేయాలి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమైనది అని నిర్మల్ ఆర్టీసీ



డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి అన్నారు. సోమవారం ఖానాపూర్ పట్టణంలోని బస్ స్టాప్‌ను తను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్ స్టాప్ ఆవరణలోని మరుగు దొడ్లు, దుకాణాలను ఆమె పరిశీలించారు. అనంతరం ఖానాపూర్ పట్టణంలోని బస్టాండ్ పరిసర ప్రాంతంలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించలని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ను ఖానాపూర్ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులను చేయిస్తామని, చెత్తా చెదారంను ప్రజలు తిరిగే ప్రదేశాలలో అంటే రోడ్ల పైన వేయకుండా చెత్త డబ్బాలలో వేసేటట్లు ఆర్టీసీ సిబ్బంది చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్ నాయక్ , ఆర్టీసీ సిబ్బంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కుబీర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంజూరైన నిధుల గురించి ఆర్టిఐ దరఖాస్తు

**భైంసా,ఏప్రిల్ 15,సూర్య మేజర్ న్యూస్**



కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సావ పండారి కుబీర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వినియోగించిన నిధుల సమాచారం కొరకు కార్యాలయ ప్రజా సమాచార అధికారి రహిమాన్ కు ఆర్టిఐ దరఖాస్తును అందజేశారు. అనంతరం కార్యాలయ సమాచార అధికారి మాట్లాడుతూ తొందరలోనే మండల ప్రజా పరిషత్ లో వినియోగించిన నిధుల వివరాలను తెలియజేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## ఉచిత అంబలి పంపిణీ

### - పేదలకు సాయం అందించడమే కొక్కిరాల కుటుంబం లక్ష్యం... కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల కృష్ణ

**కాసిపేట ఏప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని దేవాపూర్ కేంద్రంలో కొక్కిరాల రఘుపతిరావు జ్ఞాపకార్థకంగా ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల కృష్ణ చే 13 వ రోజు ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కొక్కిరాల రఘుపతిరావు కుటుంబం పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ఈ ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం చాలా అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో ధర్మారావు పేట ఎంపిటిసి పార్వతి మల్లేష్,దేవాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

### - అగ్ని ప్రమాదాలు నివారణకై ప్రజలు అవగాహన సదస్సు



**ఆదిలాబాద్ ఏప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్**

అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన,అగ్నిమాపక సేవల ఇచ్చోడ మండల కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రం శాఖ ఆధ్వర్యంలో సోమవారం వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అగ్ని ప్రమాదాలు జరిగితే స్పందించడానికి మేమున్నామని అంటూ ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇచ్చోడ ఫైర్ అధికారి సి రామారావు,మాట్లాడుతూ ప్రతి ఏటా ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని సూచించారు. 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై నగరంలోని.. విక్టోరియా డాక్ యార్డులో ఒక నౌక అగ్నిప్రమాదం సంభవించి విధి నిర్వహణలో 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది అసువులు బాపడం జరిగిందని తెలిపారు.వారి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అసువులు బాసిన అగ్నిమాపక సిబ్బంది కి రెండు నిమిషాలు మౌనం పాటించారు , అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు ఇచ్చోడ ఫైర్ స్టేషన్ నెంబర్ 8712699215 కి లేదా 8712699214 నంబర్లకి కాల్ చేయాలని, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని...ఈ వారం రోజులు పాటు ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జమేదార్ సయ్యద్ జావిద్ అలీ, డిఓపి ఎం.ఏ. అమీర్, ఫైర్ మాన్ విజయ్, ఫైర్ హోంగార్డులు చిన్న బాపు, రాజేందర్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా పనిచేస్తాం

### - కడెం కాంగ్రెస్ ఎస్సీ నాయకులు

**కడెం,ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండల కేంద్రంలోని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొంతమంది వాళ్ళ స్వార్థం కోసం మాదిగల ఓట్లు మాకే పడతాయి అన్న ధీమాతో ప్రచారాలు జరుగుతున్నాయి అని దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నమని కాంగ్రెస్ ఎస్సీ నాయకులు అన్నారు. సోమవారం మాదిగలు, మాదిగ ఉపకులాలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నాయి అని, కచ్చితంగా ఆదిలాబాద్ పార్లమెంట్లో మాదిగల సత్తా చూపెడతామని అన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ ని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని మాదిగ , మాదిగ ఉపకులాల పక్షాన మేము హామీ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తరి శంకర్ , కడెం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడిగేల భూషణ్,శనిగారపు కమలాకర్,పడిగేల రాజు , కడెం మాజీ సర్పంచ్ చిట్యాల చిన్నయ్య , తాళ్ల పెల్లి రమేష్ ,దుర్గం రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు కనీస మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఏప్రిల్15, సూర్య మేజర్ న్యూస్ :**



రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు దళారీ వ్యవస్థను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ (పౌరసరఫరాలు) చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ (పౌరసరఫరాలు) సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్, జిల్లా మేనేజర్ గోపాల్ తో కలిసి రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సంబంధిత వరిధాన్యం సి.ఎం. ఆర్. ప్రక్రియను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని,మర పట్టించిన ధాన్యాన్ని సి.ఎం. ఆర్. డెలివరీస్ క్రింద భారత ఆహార సంస్థకు ఇవ్వవలసిన ధాన్యాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా కేటాయించిన ధాన్యాన్ని తప్పనిసరిగా మిల్లింగ్ చేసి సకాలంలో అందించాలని తెలిపారు. జిల్లా రోజువారి మిల్లింగ్ సామర్థ్యం 1 వేయి 864 మెట్రిక్ టన్నులు కలిగి ఉందని, ఈ ప్రకారంగా 2023-24 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్ సి.ఎం.ఆర్.ను రోజు వారిగా నిర్దేశించిన ప్రకారం డెలివరీ చేయాలని తెలిపారు. ధాన్యం మిల్లింగ్ చేయలేని రైసిమిల్లుల యజమానులు నిబంధనల మేరకు ఇతర మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని తెలిపారు. సి.ఎం.ఆర్. లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయని రైస్మిల్లులపై రెవెన్యూ రికవరీ యాక్టు ప్రకారం చర్యలు తీసుకోవడంజరుగుతుందని తెలిపారు. జిల్లాలో రైతుల వద్ద నుండి కొనుగోలు కేంద్రాల ద్వారా వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మధ్య దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందేలా రైతులకు అవగాహనకల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కృషి చేయాలి- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఏప్రిల్15, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో సహకార వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సహకార రంగంలోని వివిధ సహకార సంఘాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించడం ద్వారా సహకార వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని ప్రాథమిక సహకార సంఘాల కంప్యూటరీకరణ, మోడల్ బైలాల ఆమోదం, గిడ్డంగుల నిర్మాణం, సి.ఎస్.సి.ల ఏర్పాటు తదితర ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సహకార వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నర్సయ్య, జిల్లా పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు వై.రమేష్, జిల్లా మత్స్యశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కె.శ్రీధర్రెడ్డి, నాబార్డు డి. డి.ఎం. అబ్దుల్ రవూఫ్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో అక్రమ వడ్డీ , ఫైనాన్స్ నిర్వాహకులపై ఏకకాలంలో పోలీస్ దాడులు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్.**

రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాసులు, మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి ఆధ్వర్యంలో



రామకృష్ణాపూర్ పట్టణంలోని అక్రమ వడ్డీ వ్యాపారం, చిట్టీలు, ఫైనాన్స్ నిర్వహించే ప్రదేశాలలో ఏకకాలంలో ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో ఎలాంటి అనుమతులు లేకుండా చిట్టీలు నడుపుతున్న రామకృష్ణాపూర్ పట్టణంలోని విద్యానగర్ కు చెందిన లక్కిరెడ్డి సత్యనారాయణ పై కేసు నమోదు చేసి అతని వద్ద నుండి సంతకాల తో కూడిన కొన్ని ఖాళీ ప్రామిసరి నోట్లు, చెక్కులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జి. రాజశేఖర్ తెలియజేశారు.

## మహిళా భద్రతే షీ టీం లక్ష్యం




**నిర్మల్ ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్**

మహిళా భద్రతే షీ టీం లక్ష్యమని డబ్ల్యు పీసీ రమాదేవి రాధికలు అన్నారు. సోమవారం అనంతపేట్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో మహిళా రక్షణ పై అవగాహన కల్పించారు. మహిళా భద్రత సైబర్ నేరాలు ఆన్లైన్ మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి మహిళ విద్యార్థినిలు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా అమ్మాయిలను ఇబ్బంది కలిగిస్తే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత

**నిర్మల్ ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్ పేట్ కాలనీలో బీజేపీ



నాయకులు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. బంగల్ పేట్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరికీ వివరించాలని అన్నారు.

## నిర్మల్ లో అగ్నిమాపక శాఖ విన్యాసాలు

**నిర్మల్ ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్**

విక్టోరియా డాక్ యార్డులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో మృతిచెందిన 66 మంది జ్ఞాపకార్థం నిర్మల్ జిల్లా అగ్నిమాపక కార్యాలయంలో సిబ్బంది నివాళులు అర్పించారు. అనంతరం సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు విన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఒ జయ్ రామ్, ఎల్ ఎమ్ శ్రీనివాస్, డి ఒ పి హుస్సేన్ షా, ఎఫ్ ఎమ్ లు నవీన్ కుమార్, అజయ్ కుమార్, రాజు, నగేశ్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్**

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో త్రాగు, సాగు నీటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రానీయకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఉష్ణగ్రతలు పెరగడం వల్ల వచ్చే రెండు నెలలు కీలకం' అని అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ తాగునీటి సరఫరా ప్రక్రియలో అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. తాగునీటి కొరతపై వచ్చే ఫిర్యాదులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని, పైప్ లైన్, చేతిపంపు లకు అవసరమైన మారమ్మత్తులు చేపట్టి నీటిని అందించాలని అన్నారు. అలాగే హరితహారం లో భాగంగా నాటిన మొక్కలు చనిపోకుండా నిరంతరం నిరందించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత కు అధిక ప్రాధాన్యతనివ్వాలని నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని రిజర్వాయర్ల నీటిని అవసరాలకు అనుగుణంగా వినియోగించాలని, రైతులకు సాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పంటల అవసరాలను అంచనా వేసి నీటిని విడుదల చేయాలని సూచించారు. నీటి వృధాను అరికట్టేలా కాల్వలకు మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రజలకు త్రాగునీరు, సాగునీరు కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఎస్ఈ సుశీల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, మిషన్ భగీరథ డీ.ఈ సందీప్, నిర్మల్, ఖానాపూర్, భైంసా మున్సిపల్ కమిషనర్లు రాజు, మనోహర్, వెంకటేశ్వర్ రావ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తవక్కల్ పాఠశాలకు చెందిన విద్యార్థిలకు జాతీయస్థాయిలో బహుమతులు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్.**

మయూరి ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో భారతదేశ గౌరవపురస్కారాలు 2024 కు రామకృష్ణాపూర్ లోని తవక్కల్ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినులు ఆశ్లేష, దీక్షిత, రచన, ఐశ్వర్య, శ్రీవైష్ణవిలు ఎంపికయ్యారని తవక్కల్ విద్యా సంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలియచేశారు. ఈ ఐదుగురు విద్యార్థినులు మయూరి ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో 3వ స్థానం సాధించారాని తెలియచేశారు. ఏప్రిల్ 8వ తేదీన హైద్రాబాద్ లో వీరికి మయూరి ఆర్ట్స్ వారు భారతదేశ గౌరవ పురస్కారం తో పాటు ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ రోజు రామకృష్ణాపూర్ లోని



తవక్కల్ పాఠశాలలో ఈ ఐదుగురు విద్యార్థినులకు, వారి తల్లిదండ్రులను తవక్కల్ విద్యా సంస్థల చైర్మెన్ అబ్దుల్ అజీజ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ చదువు తో పాటు సాంస్కృతిక రంగాలలో రాణిస్తున్న విద్యార్థుల కృషిని, వారి తల్లితండ్రుల ప్రోత్సాహాన్ని కొనియాడారు. తమ పాఠశాల విద్యార్థులకు ఇంత చక్కటి తోడ్పాటునందించి వారి విజయానికి కృషి చేసిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ వారి కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ వడ్డీ, చిట్టి వ్యాపారులపై పోలీసుల ఉక్కుపాదం

### - ఒకరిపై కేసు నమోదు

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్.**
మందమర్రి పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ చిట్టీలు, వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి కేంద్రాలపై దాడులు చేసి విలువైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుని, ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఆదివారం ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు, ఐజి, ఐపిఎస్, మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్ ల ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలో అక్రమ మార్గాల ద్వారా అధిక వడ్డీలు వసూలు చేస్తూ అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న ప్రదేశాలలో దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ దాడులలో ఎలాంటి అనుమతులు లేకుండా చిట్టి నడుపుతున్న విద్యానగర్ కు చెందిన నస్పూర్ వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేసి, అతని నుండి పలు డాక్యుమెంట్లు, ప్రామిసరి నోట్లు, చెక్కులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## జర్నలిస్ట్ సమ్మయ్యకు అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో సన్మానం



**మందమర్రి టౌన్, ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్.**
దళిత జర్నలిస్ట్, రాజకీయ విశ్లేషకులు, అనేక సామాజిక దళిత ఉద్యమంలో పనిచేసిన పల్లె సమ్మయ్య ను నేషనల్ అంబేద్కర్ సేన నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఆదివారం మందమర్రి పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో నిర్వహించిన బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల్లో పలు రంగాల్లో రాణిస్తున్న దళితులకు నేషనల్ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో పలువురికి సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేన జాతీయ ప్రధాన కార్యదర్శి తుంగపిండి రాజేష్ మాట్లాడుతూ మరుగున పడిపోతున్న దళిత నాయకులను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత దళిత సమాజంపై ఉందన్నారు. సమాజంలో చాలామంది దళితులకు సరైన గుర్తింపు, ప్రోత్సాహం లభించక మరుగున పడిపోతున్నారని, అలాంటి వారిని గుర్తించి, ముందు తీసుకు వచ్చి, ప్రోత్సహించడమే అంబేద్కర్ సేన లక్ష్యమని తెలిపారు. దళితుల్లో ఇంకా చాలామంది మేధావులు, కవులు, రచయితలు, జర్నలిస్టులు ఉన్నారని, వారిని సైతం గుర్తించి, గౌరవిస్తామన్నారు. అదేవిధంగా దళిత ఉద్యమ నాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పాత వీరస్వామిని సైతం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. వీరస్వామి అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేస్తూ, సంఘాన్ని తన సంఘంగా భావిస్తూ, సంఘంలో చురుకైన పాత్ర పోషిస్తూ, సంఘాన్ని ముందుకు తీసుకుపోవడంలో కీలకపాత్ర పోషిస్తున్నాడని తెలిపారు. వీరిద్దరిని అంబేద్కర్ జయంతి రోజున సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుంగపిండి రామచందర్, జిల్లా అధ్యక్షులు కొంకటి రవీందర్, నాయకులు తుంగపిండి రామారావు, రమేష్, రవీందర్, గాలిపెల్లి సురేందర్, రవి తిప్పారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరి

### పశువైద్యాధికారి రాజేష్

**ముధోల్,15ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**



పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా లను తప్పనిసరిగా వేయించాలని పశువైద్యాధికారి రాజేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ఆయా కాలనీలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 350కి పైగా పశువులకు టీకాలు వేశామన్నారు. పశువుల పాకలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున పశువులను ఎండ బారి నుంచి కాపాడుకోవాలని, స్వచ్ఛమైన తాగునీరు, మేత అందించాలని సూచించారు. రైతులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేవోజి భూమేష్, పశు వైద్య సిబ్బంది గణేష్ శివ ,రైతులు తదితరులు ఉన్నారు.

## రాములోరి తలంబ్రాలను సిద్ధం చేస్తున్న భక్తులు



**భైంసా,ఏప్రిల్ 15,సూర్య మేజర్ న్యూస్**
భైంసా మండలం దేగాం గ్రామంలోని సాయిబాబా ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే శ్రీరాముల వారి కళ్యాణ ఉత్సవానికి సంబంధించిన తలంబ్రాలను భక్తులు సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏటా కూడా శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు - జైనూర్ సీఐ అంజయ్య



**జైనూర్ ఏప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్**
జైనూర్ మండలం పలు కాలనీలో జైనూరు సీఐ ఆధ్వర్యంలో నాఖా బంది నిర్వహించడం జరిగింది. పలు వాహనాలు తనిఖీ చేయగా, 25 ద్విచక్ర వాహనాలు సరైన పేపర్ లేక పోవడం వలన వాటికి చల్లాన్ లు వేయడం జరిగింది. అనుమతి లేని వాహనాలు నడిపితే కేస్ నమోదు చేయడం జరుగుతుంది, ప్రతి ఒక్కరు సరైన పత్రాలు ఉన్న వాహనాలు నడపాలని తెల్పారు. పట్టుకున్న వాహనదారులకు కౌన్సెలింగ్ చేసి పంపించడం జరిగింది.



## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చూసి ఓర్వలేని బీఆర్ఎస్



**ముధోల్,15ఏప్రిల్,సూర్య, మేజర్ న్యూస్**
కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీల అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేక పోతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ పటేల్, ప్రేమ్ నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.దీంతో ముధోల్ నియోజకవర్గంలో మార్కెట్ యార్డ్ త్వరలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ సహకారంతో మార్కెట్ యార్డ్ ను తెచ్చుకుంటామన్నారు. అదేవిధంగా రైతులకు రుణమాఫీ పై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. ఏకకాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ చేస్తుందని తెలిపారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని ఆ పనులను కూడా మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనులను చేపట్టే విధంగా చేస్తామన్నారు. మిషన్ భగీరథ నీరు గత పది సంవత్సరాలుగా ఏర్పాటు చేసిన పైప్ లైన్ గ్రామాల్లో ఇప్పటికి నీరు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజీజ్, జమీల్ బాయ్, వెంకటేష్ తదితరులున్నారు.

## పారిశుద్ధ్యం పై తగు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్

**ముధోల్,15ఏప్రిల్,సూర్య, మేజర్ న్యూస్**
గ్రామాల్లో పారిశుద్ధ్యం పై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్లోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. వార్డులోని సమస్యలను ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు చెత్తను ఎత్తివేయాలన్నారు. ప్రజలు సైతం తమ వంతు బాధ్యతగా చెత్తను మురుగు కాలువల్లో వేయవద్దన్నారు. ప్రతిరోజు గ్రామంలోని వార్డుల్లో తిరిగే చెత్త బండిలోనే వేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సిబ్బందికి సూచనలు సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ పరిసరాల్లో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుద్ధ కార్మికుల సమస్యలను సైతం ఆలకించి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో మౌజం, ఇన్చార్జి ఈవో అనుష, స్థానిక నాయకులు, సిబ్బంది, తదితరులున్నారు.



## ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.జోగు రామన్న

### - బిఆర్ ఎస్ పార్టీలో పలువురి చేరికలు



**అదిలాబాద్ ఎప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్**

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి రోజున అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి నివాళి అర్పించకపోవడం సరైంది కాదని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు.సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఇటీవల కాంగ్రెస్ లో చేరిన పలువురు నేతలు తిరిగి గులాబి గూటికి చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. బేల మండలం సైద్పూర్ మాజీ సర్పంచ్ రోహిత్ దాస్ తో పాటు గోపాల్, రాం లాల్, సంతోష్ తదితరులు మాజీ మంత్రి జోగురామన్న సమక్షంలో బీఆరెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యమని వెళ్ళిన నేతలకు నిరాశే ఎదురవుతోందని అన్నారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని మండిపడ్డారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని గత ప్రభుత్వ హయంలో నిర్మిస్తే ఆ మహనీయుని జయంతి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్రహం వద్ద నివాళి అర్పించక పోవడాన్ని తీవ్రంగా ఖండించారు.గతంలోనూ డిప్యూటీ ముఖయమంత్రి భట్టి విక్రమార్కను, పలు మార్లు అవమానించిన విషయాన్నీ గుర్తు చేశారు.అదేవిధంగా పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ రోహిత్ దాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉంటె స్థానికంగా అభివృద్ధి జరుగుతుందన్న ఉద్దేశంతో బీ.ఆర్.ఎస్ ను వీడినట్లు తెలిపారు. కాంగ్రెస్ లో కేవలం ధనికులకు మాత్రమే గుర్తింపు ఉందని ఆక్షేపించారు. చేసిన తప్పును తెలుసుకుని తిరిగి గులాబీ గూటికి చేరామని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రౌత్ మనోహర్, గంభీర్ టాక్రే, ప్రమోద్ రెడ్డి, సతీష్ పవార్,విపిన్,దేవన్న.తన్వీర్.దత్తుమధుకర్, ప్రతాప్. తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయండి

**గుడిహత్నూర్ఏప్రిల్ 15 మేజర్ సూర్య న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని 102 బూత్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఇంటింటికి తిరుగుతూ మోడీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందని అన్నారు కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు ప్రతి ఒక్కరు బీజేపీకి ఓటు వేసి మన హిందూ ధర్మాన్ని సంస్కృతిని కాపాడుకుంటూ ముందుకు సాగాలన్నారు మోదీకి ఓటు వేస్తే రాబోయే తరాలకు భవిష్యత్తు ఉంటుందన్నారు ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ మండల బిజెపి అధ్యక్షుడు కేంద్ర శివాజీ మండల బీజేపీ నాయకులు కుంట నారాయణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా ఓ బి సి రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్,**

బెల్లంపల్లి పట్టణం లోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారంగా, 2024 పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా నియమించిన ఓబీసీ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కి, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కి, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ కి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి నాయకులు రఘునాథ్, కాక



కుటుంబంపై చేసిన అనుచిత వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. కాక కుటుంబం అంటేనే సేవకు మారుపేరు, తండ్రి కాక వెంకటస్వామి ట్రస్ట్ పేరు మీద గడ్డం వినోద్ వివేక్ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.. అట్టడుగు స్థాయి నుంచి దేశం మెచ్చుకునే నాయకుడిగా పేరుపొందిన కాకా వెంకటస్వామి కుటుంబాన్ని విమర్శించే స్థాయి రఘునాథ్కి లేదన్నారు. ఎన్నికలలో ఒక్కసారి కూడా రఘునాథ్ గెలవలేదు అంటేనే ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఇంటిలో గెలవనోడు ఊరికి వచ్చి మాటలు చెప్పే విధంగా వారి వ్యవహారం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పనులను చూసి ఓర్వలేక ఏమి చేయలేక బుర్ద చల్లే కార్యక్రమం చేస్తున్నారన్నారు.. రాబోయే పెద్ద పెల్లి పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ ని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.. అనంతరం పార్టీ శ్రేణులు పెద్దపెల్లి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా నియమితులైన బండి ప్రభాకర్ యాదవ్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, మాజీ టౌన్ ప్రెసిడెంట్ కంకటి శ్రీనివాస్, డిసిసి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తొంగల మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నేన్నల్ మండల్ కొమ్ము రాజన్న, రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మన్ రాము నాయక్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి.గౌస్, కౌన్సిలర్స్ నీలి కృష్ణ, మాటూరి మధు, కొమ్ము సురేష్, బీసీ సెల్ జిల్లా కో చైర్మన్ బండి లక్ష్మణ్, టౌన్ మహిళ మాజీ అధ్యక్షులు సత్యవతి, ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ అరకొండ మొండి, బ్లాక్ కాంగ్రెస్ సెక్రెటరీ దాసరి రాజలింగు,మహిళా జిల్లా కార్యదర్శి మీసాల పద్మ,మాధవరావు 12వ వార్డు ఇంచార్జ్ లక్ష్మణ్ సింగ్ చేను రవి లాయర్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోచంపల్లి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వెంటనే డబుల్ ఇళ్లను కేటాయించాలి

**కడెం,ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్. :**

కడెం మండల కేంద్రంలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం రోజున కడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు కడెం మండల కేంద్రంలో ఇల్లు లేని నిరుపేదలు ఇంటీ అద్దెలు కట్టలేక అప్పుల పాలవుతున్నారని గత ప్రభుత్వం దాదాపు రెండేళ్ల క్రితం 200 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి పంపిణీ చేయకపోవడంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా వెంటనే ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని కోరారు. లేనియెడల సంబంధిత ఇల్లు లేని పేదలతో కలిసి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్లను స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ నాయకులు దుర్గం లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

## నూతన విశ్వహిందు పరిషత్, భజరంగ్ దళ్ కమిటీల ఎన్నిక



**బోథ్ ఏప్రిల్ 15,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కమిటీలను స్థానిక దుర్గ కమిటీ వద్ద విశ్వహిందూ పరిషత్ జిల్లా సహా కార్యదర్శి పాలిక్ రమేష్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

### నూతన విశ్వహిందూ పరిషత్ కమిటీ

విశ్వ హిందు పరిషత్ అధ్యక్షుడుగా గాండ్ల లాలన్ కుమార్,కార్యదర్శిగా సింగం అంకిత్,సత్సంగ్ ప్రముఖ్ రావుల సుకుమార్,ఉప అధ్యక్షుడుగా సోమన్ పల్లి రిషిత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

### నూతన భజరంగ్ దళ్ కమిటీ

భజరంగ్ దళ్ పట్టణ సంయోజక్గా బిట్లింగ్ సిద్దార్థ(సిద్దు), ఆకడ ప్రముఖ్గా మందుల లింగన్న,విద్యార్థి ప్రముఖ్ గా బోళ్ళ రాహుల్,సత్ సంఘ్ ప్రముఖ్ గా కందుల రాహుల్,సహా సం యోజక్ గా మవుకార్ సిద్దు,గౌరక్షక్ ప్రముఖ్గా కలేరి శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ ఎన్నిక

ఏప్రిల్ 17 నాడు నిర్వహించే శ్రీ రామనవమి వేడుకలకు శ్రీ రామ నవమి ఉత్సవ కమిటీ నీ ఎన్నుకున్నారు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గా పాలిక్ రమేశ్,ఉప అద్యకుడు గా గంగజి నిఖిల్ పటేల్,ప్రధాన కార్యదర్శి గా కట్ట భూమేష్, కోశాధికారిగా కున రాము, ప్రచార కమిటీ, ఏదైనా సమాచార సంప్రదింపులు కన్వీనర్ గా మాసం అనిల్ కుమార్ నీ ఎన్నుకున్నారు.నూతనంగ ఎన్నికైన కమిటీ సభ్యులందరికివిశ్వహిందూ పరిషత్ జిల్లా సహా కార్యదర్శి పాలిక్ రమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టిలో చేరిన బీజెపి నాయకులు.

**అదిలాబాద్ ఎప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్.**

బోథ్ నియోజకవ్గస్థాయిలో బీజేపీ పార్టీకి గట్టి దెబ్బానే తాకింది మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు,బీజేపీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.అదేవిధంగా నేరడిగొండ మండల బీజేపీ పార్టీ నాయకులు తమ తమ పదవులకు రాజీనామా చేసి సోమవారం హైదరాబాద్ లో తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, నివాసంలో మంత్రి సీతక్క ,ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు , పీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్, బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్, ఆధ్వర్యంలో మండల బీజేపీ మాజీ మండల అధ్యక్షులు హిరసింగ్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తోడుశం శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంధం నవీన్, నేరడిగొండ మండల ప్రధాన కార్యదర్శి సోలాంకి ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని పార్టిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, వచ్చే లోక్ సభ అభ్యర్థి, గెలుపునపు తమవంతు పూర్తి కృషి చేస్తామని అన్నారు.



## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా యుకెజీ విద్యార్థులకు గ్రాడ్యువేషన్ పత్రాల పంపిణీ

**నిర్మల్ ఏప్రిల్ 15, సూర్య మేజర్ న్యూస్**

ప్రాథమిక విద్య విద్యార్థులకు చాలా కీలకమైనదని మరియు వారికి అవగాహన కల్పించడానికై అన్ని రకాలుగా సమాచారం అందించాలని తద్వారా వారికి విషయాల సులభంగా అర్థమవుతాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక ఆదర్శనగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్



యుకెజీ విద్యార్థులకు గాడ్యువేషన్ డే పేరుతో నిర్వహించబడిన ప్రశంస పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాలుగా సమాచారం అందించాలని మరియు వారికి పరిశోధనాత్మంగా సమాచారం అందించి ఆసక్తి పెంపొదించాలని కోరారు. ప్రాథమిక విద్యలో చాలా విషయాలు ఉంటాయని వాటిని విద్యార్థులకు వివిధ రకాలుగా ఆసక్తి పెంపొదించే విధంగా మరియు పోటీతత్వం పెరిగేలా విద్యనందించాలని చెప్పారు. వివిధ సందర్భాలను విశ్లేషించి ముందుంజలో ఉండే విధంగా ప్రేరేపించాలని సూచించారు. తల్లితండ్రులు కూడా పిల్లలకు వివిధ విషయాలను చాలా సృజనాత్మకంగా మరియు వినూత్నంగా తెలియపర్చి అగామిగా నిలిపి ఆదర్శంగా ఉండాలని కోరారు. నేడు వివిధ అభివృద్ధి చెందిన దేశాలు సైతం చాలా ఉత్తమమైన భోధన పద్ధతులను అవలంభిస్తూ అభివృద్ధిని రెట్టింపు చేస్తున్నదని చెప్పారు. తరగతి గదుల్లో విద్యార్థులకు చాలా విషయాలు తెలియపరిచేవి ఉంటాయని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా మారి విద్యార్థులకు వివిధ విషయాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ముందుకు కొనసాగాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో యుకెజీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రతిభావంతులకు ప్రతాలను సమర్పించే విధంగానే చిన్నారులకు ప్రతాలను అందచేయడం జరిగిందని తెలిపారు. విశ్వవిద్యాయాల్లో విద్యార్థులకు ఏ విధంగా గ్రాడ్యువేషన్ కార్యక్రమాన్ని అదే రీతిలో చాలా చక్కగా నిర్వహించడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యర్థులకు ప్రాథమికంగా పరీక్షను నిర్వహించి ప్రతిభ ఆధారంగా పత్రాలను ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ఆలపించిన రైమ్స్, స్టోరీస్, పజల్స్ మరియు వివిధ ఫన్నీ గేమ్స్ కార్యక్రమానికి వన్నె తెచ్చా యి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగ్రావు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది

**తలమడుగు,ఏప్రిల్ 15,సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసీ నాయకుడు తెలంగ్రావు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన సీనియర్ ఆదివాసీ నాయకులు తెలంగ్రావు ఉదయం హార్ట్ ఎటాక్ హాస్పిటల్ తరలించిన అప్పటికే ఆయన ప్రాణం విడిచినట్లు తెలిపారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని కోరారు. ఆయన అంత్యక్రియలో తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, వారితో పాటు మాజీ జడ్పిటిసి బాబాన్న, ఎంపీటీసీలు వెంకన్న యాదవ్, రమేష్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ ప్రతాప్, మాజీ సర్పంచ్ విఠల్, పోశెట్టి, నర్సయ్య, గంగారెడ్డి గ్రామస్థులు తదితరులున్నారు.

## దేహేగం కబడ్డీ పోటీలు ప్రారంభం



**తలమడుగు,ఎప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్**

ఇలాంటి కబడ్డీ పోటీలు గ్రామస్థాయిలో ఉన్న ఆటగాళ్లకు మంచిగా ఉపయోగపడుతుందని దీనివల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని ఉపాధ్యాయులు త్రియంబక్ రావు అన్నారు. తలమడుగు మండలంలోని దేహేగాం గ్రామంలో రాజ్ గొండ్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం రోజు కబడ్డీ పోటీలను ప్రారంభించారు. రాజ్ గొండ్ యూత్ అధ్యక్షులు దుర్వ భీమ్ రావు మాట్లాడుతూ ఆసక్తిగల కబడ్డీ ఆటగాళ్లందరూ దీన్ని సద్వినియోగం



పరుచుకోవాలని కోరారు. ఈ కబడ్డీ పోటీలో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ. 30,000 వేలు ఉపాధ్యాయులు త్రియంబక్ రావు, సంజీవరెడ్డి లు, రెండవ బహుమతి రూ. 20,000 వేలు జడ్పిటిసి గోకా గణేష్ రెడ్డి, మూడవ బహుమతి రూ. 10,000 వేలు మెస్రం హనుమంతు, నాలుగవ బహుమతి రూ. 7000 వేలు మేనేజ్మెంట్ అందిస్తుందని తెలిపారు. నియమ నిబంధనలు ఒక జట్టులో ఆడిన వారు వేరే జట్టులో ఆడరాదు, ఆటలో ఏదైనా ప్రమాదం జరిగిన మేనేజ్మెంట్ బాధ్యత వహించదు ఎంపైర్ నిర్ణయమే దూది నిర్ణయం మద్యం సేవించి ఆట ఆడిన టీం ను క్రాస్ చేయబడును. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు త్రియంబక్ రావు, సంజీవరెడ్డి, గ్రామ పెద్దలు పాటేల్ ఆదనాగోరావు, పెందూరు కృష్ణ మహాజన్, ఆత్రం గణపతి రావు దేవరీ, ధ్రువ సూర్యబాన్ గాట్యాల్, నైతం మారుతి లు వస్తున్నట్లు యూత్ అధ్యక్షులు యూత్ సభ్యులు భీమావు అనిల్ రవి సంజీవులు తెలిపారు.

## తేనె కోసేందుకు వెళ్లి వ్యక్తి మృతి

**పెంబి, ఏప్రిల్ 14, సూర్య మేజర్ న్యూస్:**

తేనె కోసేందుకు వెళ్లి చెట్టు కొమ్మ విరగడంతో కింద పడి వ్యక్తి మరణించిన ఘటన పెంబి గ్రామ శివారులో జరిగింది. ఎస్సై ఆర్ శంకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మందపెల్లి గ్రామానికి చెందిన నముల్ల రాజేందర్ (35) అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన బొజ్జ రాజన్న, భీమన్న, దేశావేణి భీమన్న లతో కలిసి శనివారం రాత్రి 10:20 సమయంలో తేనె తీయడానికి పెంబి గ్రామ శివారులో ఉన్న రావి చెట్టు దగ్గరకు వెళ్లారు. చెట్టు ఎక్కే క్రమంలో మృతుడు రాజేందర్ ఎక్కే చెట్టు కొమ్మ విరిగి ప్రమాదవశాత్తు చెట్టు మీది నుండి కింద పడి తలకు బలమైన గాయం అవడంతో అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య నముల్ల గంగవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు.



## బీజేపీ కి బిగ్ షాక్.. కాంగ్రెస్‌లోకి మాజీ ఎమ్మెల్యే.

### - పార్లమెంట్ ఎన్నికలకు ముందు అధికార కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**అదిలాబాద్ ,ఎప్రిల్ 15 సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికలకు ముందు అధికార కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. నిర్మల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి రావు ఆధ్వర్యంలో చేరికల పరంపర పెరిగింది. బోథ్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు రాథోడ్ బాపురావు తాజాగా సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగిన ఆయన ముందుగా కాంగ్రెస్ పార్టీలో చేరి వెనువెంటనే బీజేపీలోకి మారారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, బోత్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు సమక్షంలో ఆయన కాంగ్రెస్ లో చేరారు. నిర్మల్ మున్సిపల్ చైర్మన్ జి ఈశ్వర్ కూడా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు పలువురు కౌన్సిలర్లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జి సి డి ఓ మెస్రం ఛాయా



**నేరడిగొండ ఏప్రిల్ 15,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని లకంపూర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సోమవారం నాడు జి సి డి ఓ మెస్రం ఛాయా సందర్శించారు విద్యార్థినిలు పరీక్ష రాచే హాళ్లను తనిఖీ చేశారు ఈ సందర్భంగా జి సి డి ఓ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 15 /4 /2024 22/04/2024 వరకు ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు వార్షిక పరీక్షలునిర్వహించబడుతున్న జరుగుతాయని తెలిపారు.

### జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఇంద్రవెల్లి,ఏప్రిల్ 15,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ యందు మార్క్ ఫీడ్ ద్వారా మార్కెట్ కార్యదర్శి రాజేశ్వర్ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సోమవారం వ్యవసాయదారులు పండించిన జొన్నల మార్కెట్టు ప్రారంభించామని అధికారులు తెలిపారు 3 వేల 1 51 రూపాయలతో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు మార్క్ ఫీడ్ ద్వారా ప్రభుత్వ కొనుగోలు కేంద్రం కొనుగోలు జరుగుతుందన్నారు కొను గోలు కేంద్రాలలో రైతులు తమ జొన్న పంటను తీసుకురావాలని కోరారు ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి గణేష్ మార్పిడి అధికారి, సాకార బ్యాంకు సిబ్బంది సునీల్, ధరమ్ సింగ్ పలు సిబ్బందులు పాల్గొన్నారు.

